# 9

## మతశాఖ కాని క్రైస్తవ్యం:

# పాపక్షమాపణ

కొందరు సహృదయులు బాప్తిస్మంపైనున్న ఆత్మ యొక్క సరళమైన బోధను అంగీకరించడంలో విఫలులయ్యారు. ఎందుకంటె, బాప్తిస్మానికి ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చినట్టు వారు అభిప్రాయపడ్డారు, తత్ ఫలితంగా క్రీస్తు రక్తం యొక్క శక్తికి విలువ తగ్గించినట్టు వారు భయపడ్డారు.

ఒకటికంటె ఎక్కువ అర్థాలు లేని ఉపదేశం యొక్క ఫలితాలపై తీర్పు తీర్చగల స్థితిలో నరమాత్రులమైన మనం లేము. ఏమైనప్పటికి, బాప్తిస్మమనే అంశంపై ఆత్మ యొక్క స్వత సిద్ధమైన, విదితమైన అర్థాన్ని అనుమతించడంవలన – శుద్ధీకరించగల (క్రీస్తు) రక్తం యొక్క శక్తిని మనం ఏ విధంగాను తగ్గించడంలేదు. ఈ విషయాన్ని మనం రూఢిగా చెప్పవచ్చు. సమస్త విధేయత అంగీకారంగా ఉండవచ్చు. విధేయతగా దాన్ని భాషాంతరీకరించినవాడే, ఆయన రక్తమందు నమ్మిక ఉంచుతాడు. శుద్ధీకరించగల గొర్రెపిల్ల యొక్క రక్తమందలి శక్తివైపు చూస్తూ, "రక్తమందలి విశ్వాసం ద్వారా" (రోమా 3:26) దానిమీద ఆనుకొని – ఒకడు దేవునికి లోబడవచ్చు – ఒకడు నిజంగా ఈ పంథాలో లోబడవచ్చు. అయినా విధేయత అనేది దానికి అదే రక్షింపజాలదు. అంటే, రక్షించే శక్తి విధేయతలో లేదు.

రక్షించడానికి బాప్తిస్మం ఎంత శక్తి హీనమయ్యిందో, విశ్వాసం కూడా అంతే శక్తిహీనమయ్యింది. (క్రీస్తు) రక్తం లేకుండ దీవెన కొరకు ఒకడు చేసే ప్రయత్నం వ్యర్థమే. అవమానకరమైనదైనా, శక్తివంతమైనదైనా ప్రభువు యొక్క సిలువ మరణంచే మన విశ్వాసం శక్తివంతమయ్యిందిగా చేయబడుతుంది.

పాపులను రక్షించగోరిన దేవునికి క్రీస్తు మరణం అత్యవసరమయ్యింది. దేవుడు ఎలా అబద్ధమాడజాలడో, అలాగే ఆయన అన్యాయంగా ఉండనేరడు. అందువలన, "దేవుడు ... నీతిమంతుడును, యేసునందు విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్చు వాడునైయుండుటకు" (రోమా 3:25, 26), ఆయన ప్రభువైన యేసును కరుణాధారముగా యిచ్చియున్నాడు. వాస్తవానికి, యేసు సిలువపై మరణించడానికి దేవుడు సమ్మతించినప్పుడు, ఆయన తన కరుణా ద్వారాన్ని తెరిచాడు. క్రీస్తు మరణం లేకుంటే, దేవుడు ఆ కరుణా ద్వారాన్ని తెరువగలవాడే కాడు. మానవాళి పట్ల దయను కృపను ఆయన కలిగినవాడైయుండగా హద్దులేని కనికరంతో ఆయన హృదయం నిండింది. అదే సమయంలో, న్యాయవంతుడుగా దేవుడు పాపులను రక్షించలేనివాడైయుండగా, పాపులను రక్షించే తన పనిలో యేసు మరణము దీన్ని సాధ్యం చేసింది. ఈ రక్తానికి

వేరుగా పాపులను రక్షించడానికి ఉపయోగించగల షరతులేవీ లేవు. మానవ హృదయానికి సాధ్యమైనంతగా విశ్వసించవచ్చు. అయినా క్రీస్తు ప్రభువు యొక్క రక్తం లేకుండ, సర్వశక్తిగల దేవుడు వానిని రక్షింపలేడు. గనుక, తన సొంత కుమారుని యొక్క ప్రాణాధారమైన రక్తాన్ని ఉపయోగించడంలో, దేవుడు ఈ పనిలో అమిత వ్యయానికి పూనుకున్నాడు. సాధ్యమైతే తన రక్తం వినియోగించుకొనకుండ చూడమని దేవుని కుమారుడు సంపూర్ణమైన ఆత్మతో తండ్రికి విన్నవించుకున్నాడు. అయినా నరులను రక్షించడానికి అత్యవసరమైన దానికంటే, ఎక్కువ చెల్లింపబోలేదన్నట్టు దేవుడు తెలిపాడు.

విశ్వాసం రక్షిస్తుంది. అయినా మారుమనస్సు పొందకుంటే, వారు నశించిపోతారని మనం జనులకు ఉపదేశించినప్పుడు, రక్షణను ప్రసాదించడానికై ఎంత అధికమైన వెల చెల్లించడానికి "దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల నీవు రక్షింపబడుదువు" అని రోమా 10:9లో పౌలు అన్నాడు. అప్పుడు పౌలు మన ప్రభువైన యేసు యొక్క మరణ విజయాన్ని తక్కువగా అంచనా వేశాడా? బాప్తిస్మాన్ని గూర్చిన తేటైన ఉపదేశం ప్రభువు మరణాన్ని కీర్తించే స్థితినుండి దానిని తగ్గిస్తుందని భయపడే వాళ్ళెవ్వరూ పౌలుచే బోధింపబడలేదు – లేక పౌలు యొక్క ఉపదేశపు విధానాన్ని అనుసరించలేదు. యేసును ప్రభువుగా ఒప్పుకొనడం అనేది రక్షణ కొరకైన షరతులలో ఒకటిగా అపొస్తలునిచే బోధింపబడింది. ఒకడు యేసును ప్రభువని తన నోటితో ఒప్పుకొనడంలో, సమస్త మంచితనానికి, సత్యానికి ఆనవాలైన ఆ నామంలో రక్షణ ఎలా వస్తుంది? ఒప్పుకొనడం అనే ఆ కార్యంలోనే రక్షించగలిగింది ఏదీలేదు. అది అలా చేయగలిగినట్టయితే, రెండు సార్లు లేక మూడు సార్లు ఒప్పుకొనడం మరి ఎక్కువగా సహాయపడాలి కదూ!

(నేను చెప్పేదాన్ని అర్థం చేసికోడానికి) ఈ ఉదాహరణను ఆలోచించు. పైరు సాగుచేయడం అనే దానిపైన పంట ఆధారపడి ఉంటుంది, అది పంటను యిస్తుంది. కొద్దిగా సాగుచేస్తే, కొద్ది పంట వస్తుంది, ఎక్కువ సాగు చేయడంవలన ఎక్కువ దిగుబడి వస్తుంది. మరి ఎక్కువ సమగ్రంగాను, లేక ఎక్కువ శాస్త్రీయంగాను ఒకడు పైరును సాగు చేసినట్టయితే, శ్రేష్ఠమైన పంట వస్తుంది. పైరును సాగు చేయడమనేది పంటకు (దిగుబడికి) నేరుగా సహాయపడుతుంది. యేసును ప్రభువుగా ఒప్పుకొనడం అనేది పాపి రక్షింపబడడంలో సహాయం చేస్తుంది. అయితే అది పైరును సాగు చేయడం పైరు దిగుబడికి సహాయపడినట్టు కాదు. అయితే అది రక్షణలో ఎలా సహాయపడుతుంది? ఒప్పుకొనడమనేది పరిపూర్ణంగా సహాయపడాలంటే, అది క్రీస్తు రక్తమందలి శక్తిని అప్పుగా పుచ్చుకొనడంవలన మాత్రమే. అంటే, ఒప్పుకొనడమనేది వ్యక్తిని క్రీస్తు రక్తంతో సంధిస్తుంది. లేక రక్తంతో సంబంధం కలిగేలా అది చూస్తుంది.

అందువలననే, "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీరమాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:21) యని పేతురు అన్నప్పుడు, అతడు ప్రభువు యొక్క రక్తాన్ని తక్కువగా వెల కట్టలేదు. అయితే, రక్షించు దాని శక్తిని అతడు హెచ్చిస్తున్నాడు. విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు,

బాప్తిస్మం అనేవి – రక్షించడంలో ఏ శక్తి గాని, సద్గుణంగాని లేనివి – రక్తంతో కలపడంవలన శక్తి పొందాయని ప్రకటించడంలో రక్తానికి ఆ శక్తిని ఆరోపించడమే ఔతుంది. ఈ చిన్న కార్యాలు దేవునికి విధేయత రూపాన్ని దాల్చుతాయి. అవి కేవలం, రక్తసిక్తమై (రక్తముచే మరక చేయబడి)నందున మాత్రమే శక్తిగలవై ఉంటాయి. అది మేక యొక్క రక్తం కాదు, మన ప్రభువు యొక్క రక్తమే. ఆలాటి శక్తిని ఆరోపించడం క్రీస్తు యొక్క రక్తాన్ని తక్కువగా జమ కట్టడం ఎంత మాత్రమునూ కాదు. దాని సమస్త సద్గుణాన్ని రక్తంనుండి తెచ్చుకునే విధేయతా కార్యాన్ని గూర్చిన స్పష్టమైన ఉపదేశానికి భయపడడమో లేక దానిని తప్పించడమో మనం చేయకూడదు.

విశ్వసించడం, మారుమనస్సు పొందడం, ఒప్పుకొనడం అనే చిన్న కార్యాలను దేవుడు రక్తంచే పవిత్రపరచాడు. ఈ కార్యాలను ఆయన రక్తం ద్వారా శక్తివంతం చేశాడు. రక్తానికి వేరుగా ఆ కార్యాలకు దేవునియెదుట ఏ ప్రయోజనముండదు. రక్షించు ప్రభువు యొక్క రక్తపు శక్తినుండి ఏ మాత్రం తగ్గించకుండ ఆయన దీనిని చేసియున్నట్టయితే, ఒకని హృదయమందలి విశ్వాసపు చర్యగా శరీరాన్ని నీటిలో సమాధి చేసే చిన్న కార్యంతో అంతటి దానిని ఆయన జరిగించ లేడా? రక్షించు రక్తము యొక్క శక్తిని ఏ మాత్రము తగ్గించకుండ విశ్వసించడం, మారుమనస్సు పొందడం, ఒప్పుకొనడం అనేవాటికి ఆయన ప్రాముఖ్యతను అతికించినప్పుడు, బాప్తిస్మానికి కూడా ఆయన ఆలాగే చేయకూడదా? ఆయన చిత్తాన్ని ఎరిగినవారు మాత్రమే నిజంగా అర్థం చేసికోగలరు.

మన అభిప్రాయాలను, ముందుగా ఏర్పరచుకున్న ఆలోచనలను తీసిపారవేద్దాం! పార్టీ స్పిరిట్‌ను దూరం చేద్దాం. మరియు ప్రత్యేకమైన పక్షానికి అనుకూలంగా ఆత్మ ఏమి చెప్పితే బాగుండేది అనే తలంపులను తొలిగించుదాం. వాటిలో సత్యానికి ఏ సంబంధమూ లేదు. దేవుడు ఏమి చెప్పాడు అలా చెప్పడంలో ఆయన అర్థమేమి? అని అడుగుదాం.

మన గత పాఠంలో, పెంతెకొస్తు దినాన పేతురు ప్రసంగంలోని భావాన్ని గురించి ప్రఖ్యాతి చెందిన ముగ్గురు పండితులు చెప్పిన మాటలు విన్నాం. పాపక్షమాపణ పొందడానికి గాను మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందాలని పేతురు ఉపదేశించినట్టు ఆ ముగ్గురు పండితులు అంగీకరించారు. మరియు పేతురులో ఉన్న పరిశుద్ధాత్మ ద్వారా, వారి పాపక్షమాపణ నిమిత్తము వాస్తవంగా బాప్తిస్మం పొందమని జనులకు బోధించాడు అని వారు అంగీకరించారు. పేతురు యొక్క భాషకు బహు సహజమును స్పష్టమైన లేక విదితమైన భావం అది కాదని ఏ పండితుడును అనడని నేను తలంచుతున్నా. నేను చెప్పగలిగినంత మట్టుకు, తమ సిద్ధాంతాన్ని బలపరచుకొనగలిగేవారు లేక తమ పక్షాన్ని నిలబెట్టుకోగలిగేవారు మాత్రమే – విదితమైన ఈ భావాన్ని కాదంటారు.

ముందుగా నేను కోట్ చేసిన జేమ్స్. డబ్ల్యు. విల్‌మార్త్ అనే ప్రసిద్ధిచెందిన బాప్టిష్టు పండితుడు యిలా అన్నాడు,

> కాంబెలిజం అనే భూతం వెంటాడుతూ, చాలావరకు తప్పుదు వ్యాఖ్యానం చేసినట్టు అనేక మంది మంచి మనుష్యులను భయపెడుతూ ఉండగా, తప్పుడు తర్జుమాను పోషించడంవలనను, సత్యానికి కాంబెలువారు యోధులుగాను, ప్రపంచ పాండిత్యం

మనకు వ్యతిరేకంగాను వారి పక్షంగాను ఉన్నట్టు అనుమతించుతామా?[1]

ఏ పక్షం కంటెను సత్యాన్ని పాండిత్యాన్ని గౌరవించే విల్‌మార్త్‌లాంటి వారి విషయంలో సత్యాన్ని ప్రేమించే వారందరు ఆనందించాలి. పార్టీ స్పిరిట్ ఉన్నప్పటికీ, దేవుని వాక్యానికి నిజమైన వ్యాఖ్యానం యివ్వగలిగినంత పెద్ద హృదయం ఆలాటివారికి ఉంది.

తమ పాపములు తుడిచివేయబడునట్టు పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందిన విశ్వాసులు బాప్తిస్మం పొందవలసిందిగా పేతురు బోధించాడు. అదే సిద్ధాంతాన్ని నమ్ముతూ ఒకడు క్రైస్తవుడు – కేవలం క్రైస్తవుడు మాత్రమే అయ్యుండవచ్చు. ఎందుకంటే, దాన్ని తాను విశ్వసించి బోధించిన పేతురు – క్రైస్తవుడు కేవలం క్రైస్తవుడుగా మాత్రమే ఉన్నాడు – అది నిశ్చయం. ఏ పక్షంవారైనా లేక ఉపదేశకుడైనా మత శాఖలకు సంబంధంగాని ఉపదేశానికి ఆమోద ముద్ర వేసినప్పుడెల్లా నేను ఆనందిస్తాను. కేవలం క్రైస్తవులుగా మాత్రమే ఉండగోరేవారు బైబిలు ఉపదేశంతో ఎలా ఏకీభవిస్తూ ఉంటారో, ఈ విషయంలో, ఆలాటి ఉపదేశం హృదయ పూర్వకంగా అంగీకరిస్తూ ఉంటుంది. అట్టివారు ఏ మతశాఖకు చెందనివారై, వారు రక్షింపబడిన సమయంలో ప్రభువుచే దేవుని సంఘానికి చేర్చబడినవారై ఉంటారు. తమ ఉపదేశమంతటిలో యథార్థ హృదయులందరు మతశాఖలకు చెందినవారై ఉంటే నేను ఎంతగా ఆనందిస్తానో క్రీస్తునందు నిష్కపటియైన ఏ విశ్వాసియైనా, విదితమైన ఈ వ్యాఖ్యానాన్ని అంగీకరించి, బాప్తిస్మం నీట ముంచడమని ఉపదేశించినట్టయితే, లోకంలో మతశాఖలకు సంబంధం లేని ప్రతి క్రైస్తవునితో అతడు "ఏక హృదయము ఏకాత్మయు" గలవాడై ఉండవచ్చు.

"మతాలు," "మతశాఖలు" విడిచి మతశాఖలు లేని స్థితిలో కేవలం క్రైస్తవులుగా మాత్రమే ఉండ సిద్ధపడుదామా? దేవుని పిల్లలందరు ఏకమైయుండేలా సమస్తము జరిగించడానికి సిద్ధంగా ఉన్నామా? మతశాఖలకు సంబంధం లేని సువార్తికునిగా ఉండాలంటే, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందవలెనని పేతురు ఆజ్ఞాపించినట్టు అతడు ప్రకటించాలి. అలా ఉపదేశించడంలో, అతడు మనుష్యుల సిద్ధాంతాన్ని గాక క్రీస్తు బోధను ఉపదేశించువాడై ఉంటాడు. క్రీస్తు బోధ కాకుండ మరి దేనిగానైనా ఒకడు ఈ సిద్ధాంతానికి పేరు పెట్టినట్టయితే, అతడు క్రీస్తును ఆయన బోధను అపార్థం చేసినవాడై ఉంటాడు. ఈ ఉపదేశాన్ని క్రీస్తు తన స్వరక్తంతో తడిపాడు. గనుక, అది ఆయనదైయుంది. దానినుండి ఆయనకు సమస్త ఘనత కలగాలి.

---

సూచన

[1]James W. Willmarth, in *Baptist Quarterly* (July 1877): 304-05. ఎడిటర్ నోట్‌ను గమనించు.